
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
14 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు పల్నాడు



# ధాన్యం కొనుగోలులో కిరికిరి..!!



- తేమ శాతం చూసే యంత్రాల్లో తేడానా..!
- 18 శాతం తేమ దాటితే బస్తాకు కేజీ వంతు తగ్గింపు
- ప్రభుత్వ నిబంధనలు బేఖాత ర్
- తడిసిన ధాన్యం కొనుగోలు ఎలా?
- వాలిన వరి పంటలో మొలక వస్తున్న ధాన్యం

**వరి పంట చేతికి దక్కే సమయంలో రైతుల ఆశలను వర్షం మింగేసింది. చేతికి అందుతుందనుకున్న పంటను నిండా ముంచేసింది. కోతకొచ్చిన వరి నేల వాలింది. పల్లపు ప్రాంతాల్లో అక్కడక్కడ వరి మొలక వస్తున్నట్టు రైతులు చెబుతున్నారు.. దీనివల్ల ధాన్యం రంగు మారే అవకాశం ఉందని చెబుతున్నారు.రంగు మారిన ధాన్యం మిల్లులో ఆడిస్తే నూక ఎక్కువగా వచ్చే పరిస్థితీ నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు మిల్లర్లు, వ్యాపారులు ధాన్యం కొనుగోలులో సవాలక్ష నిబంధనలు విధిస్తున్నట్టు తెలిసింది. ధాన్యములో 18 శాతం తేమ దాటితే..కేజీ చొప్పున నష్టపోవాల్సిందే.. ఇది మిల్లర్లు పెట్టిన నిబంధనగా రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది అసలే ధాన్యం దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేటు వ్యాపారులు విధిస్తున్న నిబంధనలు తమ ఉరి తాళ్లుగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో రైతులు వ్యాపారులు చెప్పిన రేటుకి ధాన్యాన్ని విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పటికీ మాగాని వరి పొలాల్లో మీరు బయటకు పోలేదు. పంట మొత్తం నేల వాలి రైతులు పూర్తిగా నష్టపోయారు. పడిపోయిన పంటను పైకి లేపి తలలు కట్టే పరిస్థితి కూడా లేకుండా పోయింది. దీంతో నేల వాలిన వరిని తలలు కట్టకుండానే యంత్రాలతో కోపిస్తున్నారు..** - గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఈ ఏడాది వరి పంట చేతికి వచ్చే తరుణంలో రైతుల ఆశలను వర్షం మింగేసింది. చేతికి అందుతుందనుకున్న పంటను నిండా ముంచేసింది. కోతకొచ్చిన వరి నేల వాలింది. కొన్నిచోట్ల నేల వాలిన వరి మొలక వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. దీనివల్ల కోత కోసి వరి కుప్పలు వేస్తే. ధాన్యం రంగు మారే ప్రమాదం ఉందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగు మారిన ధాన్యం మిల్లులో ఆడిస్తే నూక ఎక్కువగా వచ్చే పరిస్థితీ నెలకొంది. విపత్తు సమయంలో సర్కార్ ఆదుకోవాల్సిన పరిస్థితి ఉంది. చేసిన సర్కారు.. మిల్లర్ల మజాకా! అనే పరిస్థితి నెలకొంది.

పంట నష్టపోయి.. పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని ఆశగా ఎదురుచూస్తుంటే.. విపత్తు వచ్చిన ప్రతిసారీ సేకరణ విషయంలో మిల్లర్లు కొర్రీలు వేస్తున్నారు. ఈసారి 18 శాతం కన్నా తక్కువ ఉన్న ధాన్యాన్ని మాత్రమే సీఎంఆర్‌కు తీసుకుంటామని పట్టుబట్టారు. రాష్ట్ర మిగతా 3వ పేజీలో



## నరసరావుపేటలో బ్లడ్ బ్యాంకును ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ఇంఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం నరసరావుపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా నరసరావుపేట జిల్లా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకును మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. రక్తదానం ప్రాణదానంతో సమానమని చెప్పారు. రక్తం దానం చేయడం వల్ల దాత ఆరోగ్యం కూడా బాగా ఉంటుందని చెప్పారు. రక్తదానం, రక్తాన్ని స్వీకరించడంలో రెడ్ క్రాస్ సమస్త చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. జిల్లా ఆసుపత్రిలో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా తెదేపా నాయకులు, పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర విజన్‌కు హాజరైన మన్నవ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ఆవిష్కరణ కార్యక్రమనికి హాజరైన అంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పలువురు తెలుగుదేశం నాయకులు..

## రాష్ట్రపతి ఎయిమ్స్‌కు రాకను పురస్కరించుకుని సమీక్ష

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




మంగళగిరి లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17వ తేదీన భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్ట వలసిన ఏర్పాట్లపై ఎయిమ్స్ ఆడిటోరియంలో శుక్రువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎయిమ్స్ డైరెక్టర్ డా.మాదభనందకర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి ఎయిమ్స్ అధికారులు , జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పాల్గొంటున్న ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి వుందన్నారు. భారత రాష్ట్రపతి తో పాటు రాష్ట్రం నుండి అతి ముఖ్యులు కూడా పాల్గొంటున్నందున పర్యటన ఏర్పాట్ల తో పాటు భద్రత ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. వాహనాల పార్కింగ్, సైన్ బోర్డుల ఏర్పాటు తో పాటు ఎయిమ్స్ క్యాంపస్ ను సుందరీ కరణ చేయాలన్నారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను పరిశీలించి అందులో పాల్గొంటున్న ఆహుతుల వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రపతి మినిట్ టు మినిట్ కార్యక్రమాల పై ఎయిమ్స్ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. అవసరమైన ప్రాంతాలలో బ్యారికేడింగ్ చేయాలన్నారు. నిరంతరం విద్యుత్ అంతరాయం మిగతా 3వ పేజీలో

# బియ్యం దొంగలు ధాన్యం మద్దతు ధర అడగటం విడ్డూరం

## మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు, మేజర్ న్యూస్ :**
బియ్యం దొంగలు ధాన్యం మద్దతు ధర అడగటం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ విమర్శించారు. శుక్రవారం ఉదయం గుంటూరు నగరం అరుండల్ పేట లోని తన కార్యాలయంలో విలేరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ జగన్ రైతు ద్రోహి అని కాదంటే తాను ప్రశ్నిస్తున్న ఐదు అంశాల పై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. జగన్ అధికారంలోకి వచ్చీ రాగానే కౌలు రైతులకు వ్యతిరేకంగా చట్టం తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి రైతు రక్షణ యాత్ర పేరుతో నిరసనలు తెలపడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే 40 కోట్ల రూపాయల రేషన్ బియ్యం మాఫియా దందా నడిపిన వైసీపీ నాయకుల బాగోతం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. అంతేకాక 45 లక్షల కౌలు రైతుల కుటుంబాలకు అన్యాయం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ఒక్క ప్రాజెక్టుల నుండి ఒక్క ఎకరానికైనా నీరందించారా అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం పేరుతో వైసిపి నాయకుల జేబుల్లోకి ఎన్ని కోట్లు మళ్లించుకున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. ఆ దోచుకున్నరైతు కూలీల డబ్బులు వారికి వెనక్కివ్వాలని డిమాండ్ చేశారు.
రైతు సహకార బ్యాంకుల్లో బినామీ పేర్లతో వైసిపి నేతలే కోట్లాది రూపాయల రుణాలు బొక్కేశారని తెలిపారు. కొంతమంది టిడిపి నాయకులకు పాల డైరీలున్నాయని వారిని వ్యాపారంలో దివాలా తియించాలని కక్ష్య గట్టిన జగన్డైరీ వ్యవస్థ ను నాశనం చేశాడన్నారు. రైతు రక్షణ యాత్ర పేరుతో నిరసనలు చేసే నైతిక హక్కు వైసిపికి లేదన్నారు. సోలార్ వ్యవస్థ పేరుతో రైతుల వేలాది ఎకరాలు గుంజుకున్నది కూడా జగనేనన్నారు. సరస్వతి సిమెంట్ కంపెనీ పేరుతో మీద ఎనంతోమంది రైతుల భూములు లాక్కున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనేసరస్వతి చర్యలు తీసుకుందని ప్రశంసించారు. సమావేశంలో జన సేన నాయకులు పాలకాయల వెంకట్, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు దర్శనపు శ్రీనివాస్, బీసీ నాయకులు కానుమోలు సురేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ లార్డ్ పెంతె కోస్తు చర్చి 33వ వార్షికోత్సవం





**మంగళగిరి, మేజర్ న్యూస్:**
మంగళగిరి పార్క్ రోడ్డు 5వ లైన్ లో గల హోలీ లార్డ్ పెంతె కోస్ట్ చర్చి 33 వ వార్షికోత్సవం నిడమర్రు రోడ్డులో గల అరవింద హైస్కూల్ గ్రౌండ్ నందు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ప్రముఖ దైవ సేవకులు బర్నబాస్ సజ్జా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. గత 33 సంవత్సరాలుగా చర్చి అభివృద్ధి చెందుతూ వస్తున్న తీరును సంఘ పాస్టర్ పి తిమోతి వివరించారు.
ముఖ్య అతిథులకు ఆయన స్వాగతం పలికారు. గాయకులు కే లాజర్, సురేష్,జాయ్ నిస్సి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవ ప్రార్థన అనంతరం సంఘ సభ్యులు విందు ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ ఏపీ మెడికల్ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పాస్టర్ పి కొర్నేలీ అన్న, పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏవీఎస్ మనీ, జాన్ లూయిస్, పాతూరి అరుణ్ కుమార్, జి శామ్యూల్ ప్రసాద్, ప్రభు కుమార్, మహేష్, జోసెఫ్, పాస్టర్ జాయ్ పిలిప్, బి తిమోతి, బి దేవరాజు తదితరులు పాల్గొనగా మైఖేల్ పాల్ వందన సమర్పణ చేశారు. క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు



**మాచవరం, మేజర్ న్యూస్:**
సుస్థిరాభివృద్ధిపై మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు రెండు రోజులు పాటు రెండు విడతలగా మాచవరం మండలం లోని సర్పం చులకు సచివాలయం సిబ్బందికి కార్యదర్శు లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీని వాసరావు తెలిపారు 16 మరియు 17వ తేదీల్లో చెన్నె పాలెం గంగిరెడ్డిపాలెం మాచవరం పిన్నెల్లి తురకపాలెం వేమవరం. 18 మరియు 19వ తేదీల్లో ఆకు రాజు పల్లి కొత్త గణేష్ ని పాదు మల్లవోలు మోర్జంపాడు పిల్లుట్ల శ్రీ రుక్మిణీపురం గ్రామాల వారికి నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి అధికారులు కూడా హాజరు కావాలన్నారు గ్రామాల సుస్థిరాభి వృద్ధికి నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు.

# ఈమని గ్రామంలో రెవెన్యూ సదస్సు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం ఈమని పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును అధికారులు ఏర్పాటు చేశారు. రైతులు తమ భూసమస్యలపై అర్జీలను అధికారు లకు అందజేశారు. సదస్సులో వైసీపీ ఎంపీటీసీ పసుపులేటి సాయి చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులు రైతుకు ఎంతో మేలు చేసే విధంగా ఉన్నాయన్నారు. రైతులు తమ గ్రామాల్లో జరుగు తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ.సునీత, సర్వేయర్ గోపాల్ రావు, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస రావు, కేవీ నాగేశ్వరరావు, ఎంపిటిసి గేర నిర్మల, ఇంచార్జ్ విఆర్ఓ ప్రభాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమత్ వ్రతం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల కొత్త లాకుల సమీపంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానమునందు మార్గశిర మాసం త్రయోదశినీ పురస్కరించుకుని శుక్రవారం హనుమత్ వ్రతం నిర్వహించారు. గ్రామానికి చెందిన 19 మంది దంపతులు వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొని పాల్గొని అభయాంజనేయ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

## వీ అప్పాపురంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహణ



**నూజెండ్ల, మేజర్ న్యూస్:**
గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని డీటీ బాల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వీ అప్పాపురం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సుల్లో తమ దృష్టికి తీసుకొస్తే వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి రవీంద్ర, ఎండోమెంట్ ఆఫీసర్ టీ సుబ్బారెడ్డి, వీఆర్వో నాసర్ సాహెబ్, మాజీ సర్పంచ్ నక్కబులేశ్వర్ రెడ్డి గ్రామ సర్వేయార్ ప్రియాంక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాచవరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**మాచవరం, మేజర్ న్యూస్:**

మాచవరం మండల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ద్వారా నేడు విద్యుత్ అంతరాయం జరుగుతుందని మాచవరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. భగవాన్ తెలిపారు. రెండవ శనివారం కావున మాచవరం మండలంలోని మాచవరం, పిన్నెల్లి, మొర్జంపాడు , చెన్నై పాలెం సబ్ స్టేషన్ పరిధి లో గల 33 కె.వి,11కే.వి, ఎల్ టీ లైన్లు మరమత్తులు దృష్ట్యా నేడు ఉదయం 8 గం.నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాచవరం మండలం లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు, రైతులు గమనించి సహకరించగలరని ఆయన అన్నారు.

## బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం

### కొనసాగుతున్న స్థిరమైన లక్ష్యాల స్థానికీకరణ శిక్షణ సదస్సు.



**ముప్పాళ్ల , మేజర్ న్యూస్ :**

బాల్య వివాహరహిత సమాజమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ వారి అధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులకు, పంచాయతీ అధికారులకు శిక్షణ కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈఓపి ఓపి అండ్ ఆర్ డి రూపవతి వనరుల వినియోగం, భవిష్యత్ తరాలకు వనరులను అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ ఏ ఇ నాగేశ్వరావు మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించుకోవల్సిన అవసరత ఉందన్నారు. ఏపీఎం బాలస్వామి సామాజిక న్యాయం, రక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.ఎంపీడీవో పి జె విలియమ్స్ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. బాల్య వివాహ ముక్త భారత దేశ నిర్మాణ ప్రతిజ్ఞను ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి చేయించారు. శిక్షణలో పలు శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## వినుకొండ అరుణ థియేటర్లో సినీ హీరో వెంకటేష్ జన్మదిన, పెళ్లిరోజు వేడుకలు

**వినుకొండ, మేజర్ న్యూస్:**



వినుకొండ అరుణ థియేటర్ ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ ఫాన్స్ వినుకొండ అధ్యక్షులు ముటుకుల శివకుమార్ మరియు వెంకటేష్ ఫాన్స్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా థియేటర్ యాజమాన్యం గంగినేని రామయ్య మానవ సేవా సంఘం అధ్యక్షులు చామర్తి భవాని శంకర్ కౌన్సిలర్ భాష పాల్గొని కేక్ కట్ చేసి వెంకటేష్ బాబు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు మరియు ముగ్గురు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు వెంకటేష్ పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యుల వారి సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం హాలు ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ వెంకటేష్ అభి మానులు లీజు దారుడు అయ్యప్ప రెడ్డి జె ఎస్ కే. దాదా సాహెబ్, జి. వెంక రెడ్డి, ఎస్ కె అబ్దుల్ రహీం పి శంకర్ పి. బాజీ ఖాన్, శ్రీరామ్ వెంకటకృష్ణ, డి.పున్నారావు, జి. శివయ్య, ఏ. హనుమంతు, ఏ. శివ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**



పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అర్హులైన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సహకరి స్తుందని ఆయన అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.19,46,096 విలువ కలిగిన చెక్కులను అందజేశారు. అదేవిధంగా అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక లేమితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

## - ఏపీ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య



**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ప్రకారమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో పర్యటించి ధాన్యం అమ్ముకోవడంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోతున్న రైతు.లకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు నిబంధనలను సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని చెప్పినప్పటికీ 22 తేమశాతం ఉన్న ధాన్యాన్ని క్వింటాకు 5 కేజీలు అధనంగా తీసుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిఅన్నారు.22 వరకు తేమశాతం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధరల ప్రకారమే 75 కేజీల బస్తాను రూ.1740 లకు కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులే గోనే సంచులు ఏర్పాటు చేసుకోవాలని,అమాలి చార్జీలు రైతులే భరించాలని,రవాణా ఖర్చులు కూడా ముందస్తుగానే రైతులు చెల్లించాలని ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పడంతో ఎకరానికి రూ.2వేలు భారం పడటంతో ఎక్కువ మంది ధాన్యం రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఈరోజు నాటికి 28 మంది రైతుల దగ్గర 100 ఎకరాల పంట మాత్రమే సేకరించారని, ధాన్యం కుప్పలు కుప్పలుగా రోడ్డుమీద ఆరబోసుకొని రైతులు ఉన్నారన్నారు. గ్రామంలో 4300 ఎకరాలు వరి పంట వేయగా ఇప్పటివరకు 50 శాతం మాత్రమే కోతలు కోశారని,అమ్మకానికి వచ్చిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులు ఎప్పుడు వర్షం వస్తుందోనని భయంతో ఆందోళన చెందుతున్నారు. పంట తడిసిపోయి నష్టం జరిగిద్దేమోనని ఆందోళనతో 75 కేజీల బస్తాను కేవలం రూ.1425లకు అమ్ముకొని నష్టపోతున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల యొక్క ధాన్యాన్ని కల్లాల్లోనే, పొలాల్లోనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, వర్షం భారీ నుండి కాపాడుకోవడానికి ఉచితంగానే టార్పాలిన్ పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే గోనే సంచులు, రవాణా చార్జీలు,హమాలీ ఖర్చులు భరించి ధాన్యాన్ని సేకరించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షులు ముప్పాల శివ శంకర్ రావు, పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కోసం నాగిరెడ్డి,భీమిరెడ్డి శంకర్ రెడ్డి తమ్మ బ్రహ్మారెడ్డి సంజీవరెడ్డి మేడిది రాంబాబు శ్యామల ప్రభాకర్ రెడ్డి కొండ మల్లారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్రీ కోర్సుతో ఉజ్వల భవిష్యత్తు

## ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం

**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :-** ఎమ్మెస్సీ ఫారెస్ట్రీ కోర్సు చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు, మెండుగా ఉపాధి అవకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం ఫారెస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో హెర్బల్ గార్డెన్ లో షెడ్ నెట్, పాలీహౌస్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ వాటిని ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో ఫారెస్ట్రీ నడుపుతున్న ఏకైక విశ్వవిద్యాలయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అయినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే కాకుండా స్వయంగా స్టార్టప్ లు ఏర్పాటు చేసి అనేక మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. స్టార్టప్ లు తక్కువగా ఉన్నాయని ఈ దిశగా ప్రయత్నిస్తే అధిక లాభాలు గడించవచ్చునని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఐఎఫ్ఎస్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యం వలన భూ ఉష్ణము పెరిగి వాతావరణం మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. దీనిని నివారించి కర్బన ఉద్గారాలను తగ్గించడానికి కాప్ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫారెస్ట్రీ విద్యార్థులు నూతన ఆలోచనలతో, వినూత్నమైన ప్రాజెక్టులు, స్టార్టప్ లను ప్రారంభించాలని సూచించారు. ఫారెస్ట్రీ విద్యార్థులకు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉజ్వలమైన భవిష్యత్తు



ఉంటుందని సూచించారు. ఆగస్టులో ఏపీ బయోడైవర్సిటీ బోర్డు జీవవైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్సీ ఫారెస్ట్రీ విభాగాధిపతి ఆచార్య కె .మల్లికార్జున మాట్లాడుతూ ఏపీ ఫారెస్ట్రీ విభాగంతో సంయుక్తంగా ఎంఎస్సీ ఫారెస్ట్రీ కోర్సును నడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కు ఫీల్డ్ నాలెడ్జి కోసం అడవులు, వన్య ప్రాణులను, నర్సరీలను సందర్శిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ మాధవి, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ పి ఎస్ రాజు, అతిథి అధ్యాపకులు డాక్టర్ కే. బాబు, డాక్టర్ కే. నాగరాజు, డాక్టర్ కే. విజయ్, డాక్టర్ ఎన్. మిథున్, డాక్టర్ బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితులకు అండగా రెవిన్యూ సదస్సులు

## ప్రగతి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

## మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రగతి పాలన అందిస్తోం దని, రాష్ట్రం ఎంచుకున్న లక్ష్యాలకు కేంద్ర సహకారం కూడా తోడై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో పయనిస్తోందని రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి



తహసీల్దార్ భవాని శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా మాట్లాడుతూ మన భూముల మీద జగన్ ఫోటో వేసుకుని మరీ కబ్జాలు చేసారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక, ఆ బొమ్మ ను తొలగించి రాజముద్ర వేస్తున్నామన్నారు.

2019లో జగన్ సైకో ముఠా గద్దెనెక్కగానే భూ బకాసురుల్లా ప్రజల భూములపైన పడ్డారని విమర్శించారు. సైకో జగన్ ముఠా బారిన పడి భూములు కోల్పోయిన వారికి రెవెన్యూ సదస్సులు ఇప్పుడు భూబాధితులకు అండగా నిలుస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందిని, ఈ సమయంలో తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారులు దృష్టికి తీసుకురావచ్చున్నారు.

**గ్రామ సదస్సులో 59 అర్జీలు**

మండల కేంద్రం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 59 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ భవాని శంకర్ తెలిపారు.వీటిలో 40 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 19 అర్జీలు కొత్త రేషన్ కార్డుల కోసం, నూతన పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తులు అందాయని అయన వివరించారు.కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, నాయకులు గోగినేని కోటేశ్వరరావు, దరువూరి నాగేశ్వరరావు, ఎంపీడీవో పి జె విలియమ్స్, రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## లైట్ మోటార్ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ కార్యకలాపాలకు

# ప్రత్తిపాటి పుల్లారావు సహకారం ఎప్పుడూ ఉంటుంది

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట యోజకవర్గంలోనిలైట్ మోటార్ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి విజయా బ్యాంక్ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జీప్ స్టాండ్ ను మాజీ మంత్రి , స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే పేరుగాంచిన జీపుల తయారీ పరిశ్రమ చిలకలూరిపేట పట్టణంలో ఉన్నదని,ఈ రంగంలో ఉన్న కార్మికుల, డ్రైవర్లు, యాజమానుల కష్టాలు తనకు బాగా తెలుసునని, 2004 లోనే ప్రభుత్వం మోటార్ వెహికల్ రంగం పై విధించిన ఆంక్షలను నిలుపుదల చేయాలని నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్ళానని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. మీ యూనియన్ లో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు టిడ్కో గృహ సముదాయాలలో ఇళ్లు ఏర్పాటు చేస్తానని ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. అలా ఎక్కువ మంది ఇళ్లు కావలసిన వారు ఉంటే, అందరికీ ఒక బ్లాక్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్టాండ్ ఉన్న ప్రదేశంలో కార్యాలయానికి ఒక గదిని కట్టుకోవడానికి అనుమతిని



ఇప్పిస్తానని, విద్యుత్ మీటర్ ఏర్పాటుకు అనుమతిని ఇప్పిస్తానని తెలిపారు. మీ యూనియన్ సభ్యులకు ఎటువంటి సహకారాన్ని అయినా అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, మీ సమస్యలను అన్నింటినీ లిఖిత పూర్వకంగా అందిస్తే తగు చర్యలు తీసుకుంటానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

అనంతరం యూనియన్ కార్మికులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి రాజారామేశ్, టీడీపీ నాయకులు షేక్ కరిమల్లా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, తోట బ్రహ్మస్వాములు, మస్తాన్ వలీ, యూనియన్ నాయకులు తదితరులున్నారు.

# విశాలాంధ్ర రిపోర్టర్ తండ్రి మృతికి

## ఎమ్మెల్యే ప్రతిపాటి ఘన నివాళి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన విశాలాంధ్ర రిపోర్టర్ అల్లాభక్షు సీనియర్ జర్నలిస్టులుగా ఎంతోమంది ప్రశంసలు పొందారని స్థానిక శాసనసభ్యులు ప్రతి పేట పుల్లారావు అన్నారు. శుక్రవారం అల్లా భక్షుతండ్రి అబ్దుల్ కలాం ఉదయం మృతి చెందడం దన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు 18వ వార్డ్ లోని కళామందిర్ హాల్ వెనుక అల్లా భక్షు నివాసంలో ఉంచిన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు వాళ్ళ అర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రత్తిపాటి పుల్లారావు తో పాటు, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పెదకాకాని, మేజర్ న్యూస్:**



మండల పరిధిలో అన్ని గ్రామాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగునని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీహెచ్ ఖాన్ తెలియజేసినట్లు మండల ఏ ఈ బ తెలిపారు. శనివారం పెద కాకాని, నంబూరు, కొప్పురావూరు, ఐజేఎం ఏరియా, నాగార్జున నగర్, తక్కెళ్ళపాడు, రామచంద్ర పాలెం ,ఉప్పలపాడు, వెంకట కృష్ణాపురం, డిబి పాలెం, గొల్లమూడి గ్రామాలలో ఉ. గం.9 ల నుండి మధ్యాహ్నం గం.2 వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలిపారు.

# జర్నలిస్ట్ అల్లాభక్షు తండ్రి అబ్దుల్ కలాం మృతి

• ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాళి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**

చిలకలూరిపేట పట్టణ సీనియర్ జర్నలిస్ట్ షేక్ షేక్అల్లాభక్షు తండ్రి అబ్దుల్ కలామ్ శుక్రవారం ఉదయం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పట్టణంలోని సలాం తోటలోని అల్లా భక్షుస్వగృహం వద్ద ఉన్న అబ్దుల్ కలాం పార్థివ దేహానికి ఎమ్మెల్సీ నివాళులర్పించి వారికుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచి వారిని పరామర్శించారు. ఆయనతోపాటు కార్యక్రమంలో వారి వెంట సాతులూరి కోటి, షేక్ జిలాని, షేక్ నాసరవలి, రావూరి దాసు, చోటే బాబు తదితరులున్నారు.

# విభిన్న ప్రతిభావంతురాలైనా కుమారి టీచర్ అభినందనీయురాలు

## - జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక గుంటూరు నగరంలోని మహాకవి తిక్కన యస్.పి.కె.హెచ్. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుంటూరులో జరుగుచున్న సమ్మటివ్ అసెస్మెంట్ టర్మ్ -1 పరీక్షలను పరిశీలించారు. సదరు పాఠశాలలో విభిన్న ప్రతిభావంతురాలైనా, అత్యంత అంకితభావంతో పనిచేయుచున్న గణిత ఉపాధ్యాయురాలు కుమారి బి. ఉమామహేశ్వరిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు కేవలం రెండు రోజులు మాత్రమే సెలవు వినియోగించుకోవడంతో సంభ్రమాశ్చర్యాలకు గురైన విద్యాశాఖాధికారిణి వృత్తి పట్ల ఆమె నిబద్ధతకు, అంకితభావానికి, పిల్లల పట్ల ఆమె శ్రద్ధకు ముగ్ధులై ఎంతో ప్రశంసించిరి. 30, 51. మున్సిపల్ కార్పోరేషన్ ప్రాథమికోన్నత పాఠశాల, వినోభానగర్, పాత గుంటూరును తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ను పరిశీలించారు ఈ సందర్భముగా జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు, సి.వి. రేణుక మట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న కాలాన్ని బట్టి నూతన విధానంలో ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాలలో ముందే వుండే విధముగా అందరూ కృషి చేయాలని సి.వి. రేణుక తెలిపారు.

# క్రైస్తవ్యం జీవన విధానం



**ఏఎన్‌యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:**

ఆదర్శవంతమైన జీవన విధానానికి క్రైస్తవ్యం దోహదపడుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్చార్జి విసి ఆచార్య కె. గంగాధరరావు పేర్కొన్నారు.విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు సంయుక్తంగా వర్సిటీ ఎదురుగా ఉన్న పాస్టరల్ సెంటర్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పి పిఎస్ పాల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య గంగాధర రావు మాట్లాడుతూ మాట్లాడుతు క్రైస్తవ్యం మతం కాదని జీవన విధానం అని పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ వేడుకల్లో యూజీసీ కోఆర్డినేటర్ ఆచార్య వై. అశోక్ కుమార్, మాజీ ఓ ఎస్ డి ఆచార్య విష్ణువర్ధన్, వికాస అధ్యక్షుడు ఎన్. ప్రసాద్, కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస రావు, డిప్యూటీ ఇంజనీర్ కె .సుబ్బారావు, తదితరులు మాట్లాడారు.

# నేడు సాగునీటి సంఘాలకు ఎన్నికలు

**మాచవరం, మేజర్ న్యూస్:**



మాచవరం మండలంలోని ప్రాదేశిక నియోజకవర్గం అధ్యక్షులు, ఉపాధ్యక్షుల (నీటి సంఘం) వారిని ఎన్నుకొనుట కొరకు నేడు శనివారం ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు నామినేషన్ సేకరణ ప్రక్రియ జరుగుతుందని తాసిల్దార్ క్షమారాణి శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నిక కాబడిన అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పిల్లట్లలో 16 (మైనర్), 36,40,(మేజర్) యూపీ స్కూల్ కొత్త గణేష్ పాడు, జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లుట్ల, మాచవరంలో 38,39,(మేజర్) జిల్లా పరిషత్ హై స్కూల్ మాచవరం, పిన్నెల్లిలో 19,17,(మైనర్),51(మేజర్) జిల్లా పరిషత్ హై స్కూల్ పిన్నెల్లి, వేమవరంలో 18(మైనర్) జిల్లా పరిషత్ హై స్కూల్ వేమవరం, ఆకు రాజు పల్లి 41(మేజర్) జిల్లా పరిషత్ హై స్కూల్ మొర్జంపాడులో ఎన్నిక జరుగుతుందని తాసిల్దార్ క్షమారాణి తెలిపారు. నీటి సంఘం వాటర్ లందరూ పాల్గొని ఓటును ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. ఆయా ఎన్నికల కేంద్రాలలో నీటి సంఘం ఎన్నికల అధికారులు ఉండి ఎన్నికలు సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని ఆమె తెలిపారు. ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ శాఖ ఎన్నికల నిర్వహణలో పాల్గొని ఎన్నికలు నిర్వహిస్తారు.

# మరో అల్పపీడనం..

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో :**

కోస్తా, రాయలసీమలో మోస్తరు వర్షాలు దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియజేసింది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియజేసింది. డిసెంబరు 15 నాటికి ఇది అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నట్టు ఐఎండీ అంచనా వేస్తోంది. ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరంవైపు కదిలే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు తెలియజేసింది.

# ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడిన కుటుంబం మాది

●గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ●ఘటనను వక్రీకరించటం పై ఆవేదన వ్యక్తం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడిన కుటుంబం తమదని, ఇటువంటి ఆరోపణలు రావటం తనకు ఆవేదన కలిగించిం దని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. గుంటూరు నగరంలో నిన్న జరిగిన ఘటనను ఓ న్యూస్ చానల్‌లో నా పేరు మీద ఒక అసత్య వార్తను ప్రసారం చేయటం చూసి చాలా బాధ పడుతున్నాను. ఎందుకంటె ఈ వార్త లో నేను హిందూ మతానికి నేను వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు ప్రసారం చేశారు. ఇది చూసి నేను చాలా ఆవేదనకు లోనయ్యాను. ఎందుకంటె నేను కూడా హిందూధర్మాన్ని ఆచరించే ఒక ఆధ్యాత్మిక చింతన కలిగిన కుటుంబంలో పుట్టినదానిని.అటువంటి నా మీద ఈ రకంగా వార్త రావటం అత్యంత బాధాకరం.ఒక ప్రజాప్రతినిధిగా అందరికి సౌకర్యాల కోసం కృషి చేయటం నా బాధ్యత.అందులో బాగంగా నిన్న ట్రాఫిక్ సమస్యలను క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశిలిస్తున్న క్రమంలో రద్దీగా ఉండే కూడళ్ళలోని స్పీడ్ బ్రేకర్ల వద్ద కొంత మంది నిలబడి వాహనాలను ఆపించటం వలన అంబులెన్స్, స్కూల్ బస్సులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నదని, "పవిత్ర భగవత్గీత"ను ఇలా రోడ్డు మీద విక్రయించటం చూసి ఆవేదనకు లోనయ్యి "మీరు ఎందుకు ఇలా రోడ్డు మీద భగవత్గీతను తీసుకొచ్చి విక్రయిస్తున్నారని,మీకు ఒక స్టాల్ ను నేను ఏర్పాటు చేస్తాను" అని చెప్పి,ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా పవిత్రమైన భగవత్గీతలను విక్రయించాలని చెప్పటం మాత్రమే జరిగింది.ఈ విషయమై నేను గుంటూరు,విజయవాడ లో ఇస్కాన్ టెంపుల్స్ వారిని అడగగా, వారు ఇలా భగవత్గీత ను ఇలా విక్రయించటం తగదని వారికి కూడా ఫిర్యాదులు వస్తున్నాయని ఇస్కాన్ వారు సమాధానం ఇచ్చారు. ఓ ఛానల్ లో ఉద్దేశపూర్వకంగా నా మీద వార్తను ప్రచురించాయని, దీనిని మతపరమైన సమస్యగా సృష్టించారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశ పూర్వకంగా ఒక 30 సెకన్ల ఉన్న వీడియో మాత్రమె కట్ చేసి ప్రచారం చేశారు.ధర్మ పరిరక్షణ కోసం వారు ప్రచారం చేస్తున్న కృషి అభినందనీయము, అదే విధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత కూడా మన ఉంది. గతంలో నేను నా మొదటి నెల జీతంలో కొంత భాగాన్ని ఇస్కాన్ ప్రతినిధులకు "అక్షయపాత్రకు" అందించిన విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మాది ధార్మిక కుటుంబం కాబట్టే మేము కొన్ని గుళ్ళు కట్టించాము. కార్తిక దీపోత్సవాలు, సంక్రాంతి సంబరాలు, అయ్యప్ప పడిపూజ కార్యక్రమాలు నిర్వహించామని ధర్మ పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నానని, ప్రజలు ఎవరు కూడా ఇటువంటి ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

## శిశు గృహ, సఖి వన్ స్టాప్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం ఎన్జీవో కాలనీలో ఉన్నటువంటి శిశు గృహ, సఖి వన్ స్టాప్ సెంటర్ లను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అక్కడ ఉన్న వసతులను, ఏర్పాట్ల, పనితీరును, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మీడియా ద్వారా మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మహిళలు, పిల్లలు రక్షణ, సంరక్షణ కోసం జిల్లా కలెక్టర్ అధికారులు, ఎన్జీవోలు సమిష్టితో, సమన్వయంతో పనిచేస్తున్నారని, అయినప్పటికీ చాలా జాగ్రత్తలు తీసుకున్న కూడా బాలల రక్షణ, సంరక్షణ కు సంబంధించిన చర్యలు చట్టాలు అమలు పరిచే విధంగా అధికారులందరూ క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో దృఢమైన సంకల్పం తో కృషి చేసినట్లయితే క్రైమ్స్ ని నివారించగలుగుతామని ఆమె అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,112 ,181, డైల్ 100 పట్ల ప్రజల కు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఉమారాణి, పోలీస్ ఆయా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటి నుండి ఓ పారిశ్రామికవేత్తను తయారు చేయడమే విజన్ 2047



గుంటూరు మేజర్ న్యూస్ : ప్రజల తలరాతలను, భావితరాల భవిష్యత్తును మార్చేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 ఎంతగానో ఉపయోగపడుతుంది ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నాడు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047 కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొన్నారు. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని అన్నారు.నాడు చంద్రన్న ఇచ్చిన విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యారన్నారు.నేడు ప్రవేశ పెట్టిన విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావటమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమా ణాలు పాటిం చాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ గారు నల్లపాడు, విద్యా నగర్, రెడ్డి పాలెం, ఎల్ ఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది రికార్డ్ చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పనులను ప్రతి రోజు పరిశీలించాలని, నాణ్యతలో లోపం గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. నల్లపాడు రైల్వే స్టేషన్ రోడ్ కల్వర్ట్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనులకు సిద్దం చేసే అంచనాలను ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించాల న్నారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ మధుసూదన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర సమగ్రాభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయం నుండి విజయవాడ ఇంద్ర గాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 పది సూత్రాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి బస్సుల్లో, కారులో, బైకుల్లో ర్యాలీగా వెళ్తున్న కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులకు పార్టీ ముఖ్య నేతలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి నిదర్శనం సైబరాబాద్,అని ఆయన దూరదృష్టితో కొండ ప్రాంతాలుగా ఉన్న సైదురాబాదును అభివృద్ధి చేసి ఐటీ హబ్ గా మార్చి కొన్ని వేల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పించిన విజన్ లీడర్ అన్నారు. అదే సంకల్పంతో ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర 2047 అనే సంకల్పంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి చేసే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు సహకారంతో గుంటూరు తూర్పు శాసనసభ్యులు నసీర్ సారథ్యంలో గుంటూరు తూర్పు మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఎమ్మెల్యే నసీర్ ప్రజా అభివృద్ధి తమ ధ్యేయంగా పనిచేసే విజన్ ఉన్న నాయకులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి శ్రీనివాస్, కార్పొరేటర్లు పోతురాజు సమత, మీరావలి, చిష్టి , గొల్ల ప్రభాకర్ ,వేల్చూరు కిరణ్,కొత్తూరు వెంకట్, కోట పిచ్చిరెడ్డి,గుడిమెట్ల దయా రత్నం, రబ్బాని, జమీర్, అన్వర్,హుస్సేన్, బుజ్జి, బాజీ, చిలక వెంకటేశ్వర్లు, జానీ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనకు భారీగా తరలిరండి : జేఏసీ నేత లూథర్

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు వ్యతి రేకంగా ఈ నెల 15వ తారఖున గుంటూరు లోని హౌసింగ్ బోర్డు కాలని దగ్గరలో మాల సంఘాల జె ఏ సి ఆధ్వర్యంలో మాలల మహా సభ జరుగ బోతుందని సభకు అందరు ఐకమత్యంతో కదలి వచ్చి, గుంటూరు జన సంద్రములో మునిగిపోవాలి లూథర్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ వర్గీ కరణ వల్ల అత్యధి కంగా నష్టపోయేది మాల, మాదిగలు మాత్రమే అని, అంతేకాకుండా మాలల మనుగడ ప్రశ్నార్ధకం అవుతుంది తెలిపిన ఆయన, ఇకనైనా మేల్కొని జరుగు తున్న నష్టాన్ని అందరితో గుంతెత్తి వినిపించడానికి ప్రతి ఒక్కరూ ప్రజలు రావాల్సిందిగా ఆయన కోరారు. రా! కగతిరా!! వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహించే సభలో ప్రతి ఒక్కరు గొంతిత్తి వినిపించే మాటలు ఢిల్లీకి వినిపించే



విధంగా కార్యక్రమాలు ఉండాలని ఆయన సూచించారు. మనువాద పార్టీలు తను ప్రయత్నాలు మొదలు పెట్టాయి అని ,వాటిని ఎదిరించక పోతే నీ జాతి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని,. మన ఆత్మ గౌరవాన్ని కాపాడుదాలను కోవడానికి నీతో పది మందిని తిసికొని ఈ సభకు రావాలన్నారు.నీ గర్జన ఢిల్లీకి విన బడేలా 15న జరిగే మహా సభను జయప్రదం చేయలన్నారు. నీకోసం జరిగే పోరాటంలో నీవు పాల్గొనక పోతే మనలో మనమే చరిత్ర హీనులుగా మిగిలిపోతామని ఇకనైనా మేల్కొని గజ్జించాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలోబ్రహం ,బాలు ,మాణిక్య రావు , చిట్టి బాబు, పి భూషణ్ , డి.భూషణ్ ,కొండలు, జంగా శ్రీను, ఆనంద్ , చిరంజీవి, సల్లూరి రాంబాబు, చిన్న బ్రహ్మం, చెరుకూరి కాశీరామారావు, రాయి గోపి, చెరుకూరి చరణ్, గంగుల విజయ్, యామర్తి పెద్ద భాగ్య రావు, వినుకొండనియోజకవర్గ మాల నాయకులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో పేదలకు ఉచితంగా చీరల పంపిణీ

**కారుమూరి యశోద, ఆనందరావు చారిటబుల్ ట్రస్ట్ వితరణ**

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చేబ్రోలు లోని చెర్లో పాలెంలో కారుమూరి యశోద ఆనందరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం 100 మంది వృద్ధులు , వితంతువులు , నిరుపేదలైన మహిళలకు చెరువులో పాలెం లో నూతన చీరలు పంపిణీ చేశారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కారుమూరి యశోద ఆనందరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించామని. చైర్మన్ రాజేంద్రప్రసాద్ చెప్పారు. ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు ప్రారంభించిన ఈ ఉచిత నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఇలానే కొనసాగిస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రులు చెప్పిన ప్రకారం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో కాకుండా గ్రామంలో అందరూ సంతోషంగా గడిపే క్రిస్మస్ పండుగ నెలలో వారి ఆశయాల మేరకు తోటి వారికి సహాయం చేసే ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎలక్ట్రికల్ ఏఈ సంఘ గౌరవ అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూచిపూడి




రవి శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టాన్ని నమ్ముకుని అభివృద్ధి చెందాలని , అవసరమైనప్పుడు తోటి వారికి సహాయపడే మంచి గుణం పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. తాము సాధించలేకపోయినా జీవిత విజయాలను తమ బిడ్డల ద్వారా సంపాదించుకొని వారిలో పొరుగువారిని, ప్రేమించే సహాయపడే మంచి గుణాన్ని అలవర్చాలని కోరారు.సమాజంలో అందరూ ఒకరికొకరు ప్రేమ కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ పండుగ అని అన్నారు.ఏసుక్రీస్తు చెప్పిన సత్య వాక్యము నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే సిద్ధాంతానికి లోబడి ప్రతి సంవత్సరము క్రిస్మస్ సందర్భంగా వృద్ధులకు వితంతువులకు నూతన వస్త్రాలను (చీరలను) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బహుకరించటం హర్షించదగిన విషయమని అన్నారు. సత్య సంబంధమైన జీవితంలో అందరూ నడవాలని అన్నారు. దేవుని దయ యందు, మనుషుల దయ యందు ప్రతి ఒక్కరూ వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. సహనం శాంతి దయ లాంటి మార్గాలను చూపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు.అందరూ సంతోషంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శేకూరు పంచాయతీ కార్యదర్శి బి ప్రశాంతి ,తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ చుండూరు సామ్సన్ , పెద్దలు కారుమూరి లోకయ్య ,విజయకుమార్, పాల్గొన్నారు.